విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 09 జూన్ 2025

# ఆర్డీటీ కోసం మాతో కలిసిరండి..!

- టీడీపీ ప్రజాప్రతినిధులకు అనంత సూచన
- మాపై విమర్శలు మాని.. ఆర్డీటీ కష్టాలు తీర్చండి
- రాజకీయాలకు అతీతంగా ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర
- వైసీపీ ప్రభుత్వంలో ఆర్డీటీకి ఎలాంటి కష్టం రాలేదు..!
- ఏడాదిగానే ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కాక ఆర్డీటీ సేవలకు అంతరాయం
- సమస్య పరిష్కారం అయ్యే వరకు వెనుకాడేది లేదు
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
- తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్రకు సంఘీభావం



కళ్యాణదుర్గం, జూన్ 8(అనంత ప్రభ)
అమ్మ పెట్టదు.. అడుక్కు తిననివ్వదు అన్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధుల తీరు ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ కోసం విమర్శలు చేయడం మాని రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని కోరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన 'ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర' ఆదివారం శెట్టూరు మండలంలో కొనసాగింది. బచ్చేహళ్లి నుంచి ప్రారంభమై లక్ష్ముంపల్లి వద్ద ముగిసింది. పెద్ద ఎత్తున రైతులు ట్రాక్టర్లతో తరలివచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీటీ ఇక్కడి పేదల జీవితాలతో ముడిపడి ఉన్న సంస్థ అని తెలిపారు. తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్ర రాజకీయ లబ్ధి కోసం కాదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రకు అన్ని రాజకీయ పక్షాలు కలిసిరావాలని కోరారు. ఆర్డీటీ సంస్థ ఇబ్బందుల్లో ఉంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీ హయాం నుంచే ఆర్డీటీకి ఇబ్బందులు ప్రారంభం అయ్యారని తమపై విమర్శలు చేయడంపై అనంత వెంకటరామిరెడ్డి ధీటుగా బదులిచ్చారు. వైసీపీ హయాంలో ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ విషయంలో ఎన్నడూ ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్య జఠిలమైందన్నారు. ఆర్డీటీ సంస్థ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో అనేక గ్రామాల్లో సేవలు అందిస్తోందని చెప్పారు. 55 ఏళ్లుగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలు మరువలేనివన్నారు. నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ సంస్థల నుంచి విరాళాలే కీలకమని తెలిపారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్‌కు ఆటంకాలు కలగడం వల్ల ఎంతో మంది పేదలకు నష్టం కలుగుతోందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ సెట్ నిలిచిపోవడంతో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను చేరువ చేసే కార్యక్రమం నలిచిపోయిందని తెలిపారు. ఇతర సేవలపై కూడా ప్రభావం పడుతోందని.. రెండు నెలలుగా ఆర్డీటీ కోసం ఆందోళనలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఆర్డీటీ సంస్థ తన సేవలను మొదటగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రారంభించిందని, అందుకే మాజీ ఎంపీ రంగయ్య జూన్ 4వ తేదీన ఈ నియోకజవర్గంలో ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించారని స్పష్టం చేశారు. మొదట్లో అధికార పార్టీ నేతలు ఆటంకాలు కలిగించినా ప్రజల మద్దతుతో ఈరోజు నిరాటంకంగా పాదయాత్ర కొనసాగుతోందని చెప్పారు. ఓడిపోయిన పార్టీ ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం ఆర్డీటీని వాడుకుంటోందని అధికార పార్టీ నేతలు తమపై విమర్శలు చేయడం తగదన్నారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉంటామని స్పష్టం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. టీడీపీ ప్రజాప్రతినిధులు, బీజేపీకి చెందిన మంత్రి ఉమ్మడి జిల్లాలో ఉన్నారని.. ఆర్డీటీ సమస్యను చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పడానికే వాళ్లు పరిమితం అవుతున్నారన్నారు. ఆర్డీటీకి రెన్యూవల్ సమస్య ప్రారంభం అయ్యాక రెండు సార్లు కేంద్ర హోం మంత్రిని చంద్రబాబు కలిశారని, ప్రధానిని కూడా ఒకసారి కలిశారన్నారు. నారా లోకేష్ కుటుంబ సమేతంగా ప్రధానిని కలిశారని గుర్తు చేశారు. ఇటీవల అమరావతి పనుల పునఃప్రారంభం సమయంలో కూడా రాష్ట్రానికి ప్రధాని వచ్చారని తెలిపారు. ఈ సమయాల్లో అసలు ఆర్డీటీ సమస్యను ఎందుకు చెప్పలేకపోయారని ప్రశ్నించారు. తమపై రాజకీయ విమర్శలు మాని కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఇదే తరుణంలో రాజకీయాలకు అతీతంగా పాదయాత్రలో అందరూ పాల్గొనవచ్చని సూచించారు. జిల్లా ప్రజలకు పోరాటం కొత్త కాదని, ఆర్డీటీ సమస్య పరిష్కారం అయ్యే వరకు వెనుకాడేది లేదని స్పష్టం చేశారు

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన





యాడికి, జూన్ 8(అనంత ప్రభ)
యాడికిమండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో ఆదివారం లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు ఏర్పాటుచేసిన ఊపిరితిత్తుల ఉచిత వైద్య శిబిరంకి భారీ స్పందన లభించిందని నిర్వాహకులు తెలియజేశారు. ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న 82 మంది శిబిరంలో పాల్గొని డాక్టర్ తో పరీక్షలు నిర్వహించుకుని ఉచిత మందులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ముందుగా ఏర్పాటుచేసిన సభలో శాన్విక చెస్ట్ అండ్ అలర్జీ కేర్ హాస్పిటల్ డాక్టర్ కోన మురళీధర రెడ్డి మాట్లాడుతూ ఊపిరితిత్తుల సమస్యలు ఎందుకు వస్తాయి వాటిని నివారించుకోవడానికి ఏం చేయాలి అని తెలియజేయడం జరిగింది. రిటైర్డ్ హెడ్మాస్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం దీనికి అనంతపురం నుంచి డాక్టర్లు సహకరించి ఇక్కడికి వచ్చి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేయడం ఎంతో సేవా భావం కలిగిన వారు మాత్రమే ఇలా చేయగలరని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ అవకాశాన్ని యాడికి మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గాంధీజీ స్కూల్ రామ మోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ తరపున నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుండాలని ప్రతి ఒక్కరు ఎంతో కొంత సేవాభావం అలవాటు చేసుకుని ఇతరులకు సహాయపడుతూ ఉండాలని తెలిపారు. అలాగే మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ తరపున చేస్తున్న సేవల గురించి విచ్చేసిన వారికి తెలియజేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన డాక్టర్ కోన మురళీధరరెడ్డిని లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం విచ్చేసిన ప్రతి ఒక్కరికి వెయ్యి రూపాయలు విలువగల ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షని ( పి ఎఫ్ టి) ఉచితంగా పరీక్షించిన తరువాత డాక్టర్ చెక్ చేసి తగిన మందులను రాసి ఇవ్వడం జరిగింది. మందులు రాసిన ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ డాక్టర్ కి, లయన్స్ క్లబ్ మరియు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ వారు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాన్విక చెస్ట్ అండ్ అలర్జీ కేర్ డాక్టర్ కోన మురళీధర రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, ప్యారడైజ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర, రంగస్వామి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చందగాని ధ్రువ నారాయణ, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అధ్యక్షుడు బండారు బాలకృష్ణ, సభ్యులు పర్లపాటి మహేంద్ర, చింతా నరసింహ, సాకరే శంకరప్ప, టీ లక్ష్మీకాంతమ్మ, పల్లా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినిని గర్భవతిని చేసిన నిందితులను తక్షణం అరెస్టు చేయాలి



శింగనమల, జూన్ 8(అనంతప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాల పల్లికి చెందిన 9. తరగతి, దళిత విద్యార్థినిని దాదాపు 12 మంది యువకులు బలవంతంగా అత్యాచారం చేసి గర్భవతిని చేసిన దారుణ సంఘటనకు బాధ్యులైన నిందితులపై ఫోక్సో కేసు నమోదుచేసి, తక్షణం అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ఆదివారం నాడుఎమ్మార్పీఎస్. వ్యవ స్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు ఎమ్మార్పీఎస్. ఎంఇఎఫ్. ఎం ఎస్పి. అనుబంద సంగాలు డిమాండ్ చేసాయి. దోషులు ఎంతటి వారైనా, ఏ కులానికి చెందినా, ఏ పార్టీకి చెందినా వారు అయిన,వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ బాలిక గర్భం దాల్చిన విషయం బయటికి పొక్కడంతో ఆమె తల్లిని, ఆ విద్యార్థినిని ఇద్దరినీ భయభ్రాంతులకు గురిచేసి, గర్భం దాల్చిన విషయాన్ని బయటకు చెబితే చంపేస్తామని బెదిరించి, కేసు పెట్టకుండా వారిని దాచిపెట్టడం ఘోరం. ఇలాంటి కీచకులకు శిక్షలు పడకపోతే ఇలాంటి దుర్ఘటనలు మళ్లీమళ్లీ పునరావృతమై అనేకమంది నిరుపేద అమాయక విద్యార్థినులు తమ మానప్రాణాలను పోగొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఇలాంటిఇలాంటి దుర్ఘటనలను అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ కార్యక్రమములో ఎంఇఎఫ్ శింగనమల తలుకా అధ్దక్షులు కరెంటు నల్లప్ప, ఎంఇఎఫ్ శింగనమల తలుకా అధ్దక్షులు కరెంటు నల్లప్ప, ఎంఇఎఫ్ శింగనమల తలుకా అధ్దక్షులు కరెంటు నల్లప్ప, ఎంఇఎఫ్ శింగనమల తలుకా అధ్దక్షులు కరెంటు నల్లప్ప, ఎంఇఎఫ్ శింగనమల మ శింగనమల మం శింగనమల మం శింగనమల మండల కార్యదర్శి ఎం మురళి, ఎంఇఎఫ్ శింగనమల మండల కోసాధికారిడా,, రాము, ఎమ్మార్పీఎస్ శింగనమల మండల అధ్దక్షులు ఎం సురేష్, ఎం ఎస్పి నియోజక అధ్దక్షులు పి నరేంద్ర, పాల్గోనడం జరిగింది

## దళిత బాలికను చెరచి న కీచకుల ను కఠినంగా శిక్షించాలి



అనంతపురం, జూన్ 8 (అనంతప్రభ:)
అనంతపురం జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లిలో అభం శుభం తెలియని బాలికను మానవ మృగాలు కనీ వినీ ఎరుగని రీతిలో దారుణంగా కాటేశాయని ఈ సంఘటనకు పాల్పడిన కీచకులను కఠినంగా శిక్షించాలని చాబాల గ్రామ సర్పంచ్ , వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా కార్యదర్శి మల్లెల జగదీష్ తెలిపారు. ఆదివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 9వ తరగతి చదువుతున్న దళిత విద్యార్థినిపై అదే గ్రామానికి చెందిన కొందరు యువకులు బాలికపై కన్నేసి దుర్మార్గానికి ఒడికట్టడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. స్కూలుకెళ్లే పిల్లలను సైతం వదిలి పెట్టని దారుణ రోజులు దాపురించాయనరు. ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 14 మంది వంతు లేసుకుని వీడియో తీసి బెదిరిస్తూ.. బ్లాక్ మెయిల్ చేస్తూ.. వారికి ఇష్టం వచ్చినప్పుడల్లా బలాత్కారం చేయడం దిగ్భ్రాంతి పరుస్తోందన్నారు. అధికారం అండ ఉండగా అడిగే వారు లేరని ఏకంగా ఆరు నెలల పాటు కీచక పర్వం కొనసాగించడం విస్తుగొలుపుతోందని తండ్రి లేని పిల్ల.. మతి స్థిమితం లేని తల్లి.. పైగా ఎస్సీ బాలిక.. ఏం చేస్తుందిలే అన్న కండ కావరం, అధికార మదంతో ఆ బరితెగింపు రాష్ట్రంలో దౌర్భాగ్య పాలనకు అద్దం పడుతోందన్నారు. పాపం ఎవరికీ చెప్పుకోలేని దయనీయ పరిస్థితి బాలికదని ఆరోపించారు. ఒకవేళ ఎవరికైనా చెప్పుకోవాలనుకుని దాచుకున్న కాసింత ధైర్యాన్ని సైతం దుర్మార్గులు పదేపదే బెదిరింపులతో చంపేశారని ఆరోపించారు. బాలిక గర్భం దాల్చడంతో అసలు విషయం వెలుగు చూసిందని ఆరోపించారు.
దుప్పటి పంచాయతీలు చేసి కీచకలను కాపాడుకుండా ప్రభుత్వం, పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. మహిళల రక్షణ గురించి పదేపదే మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఈ సంఘటనపై స్పందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కీచకలను కఠినంగా శిక్షించాలన్నారు

## ఈనెల 9వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



అనంతపురం, జూన్ 8(అనంత ప్రభ)
ఈనెల 9వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివోవి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

## వాగ్దేవి పాఠశాల విద్యార్థులకు ఐదు ప్రతిభ అవార్డులు




యాడి, జూన్ 6(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని వాగ్దేవి పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన విజయాన్ని సాధించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డ్స్ (షైనింగ్ స్టార్స్)లో భాగంగా, మండలానికి కేటాయించిన ఆరు అవార్డులకు గాను, ఏకంగా ఐదు అవార్డులను వాగ్దేవి పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఐదు అవార్డులు మా పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకోవడం నిజంగా కనివిని ఎరుగని విజయమని, యాడికి మండల చరిత్రలో ఇది ఒక మైలురాయి. ఒకే విద్యాసంస్థ నుండి ఐదు ప్రతిభా అవార్డులను గెలుచుకోవడం వాగ్దేవి హైస్కూల్ విద్యా ప్రమాణాలకు, విద్యార్థుల అంకితభావానికి నిదర్శనం. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించిన వాగ్దేవి పాఠశాల విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు

## సిపిఐ నాయకుడు జూటూరు బషీర్ ని పరామర్శించిన టిడిపి నాయకులు



యాడికి, జూన్ 8(అనంత ప్రభ)
గత నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు బషీర్, టింబర్ డిపో యజమాని రమేష్ ను ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు సత్యనారాయణ రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు స్టాంపు రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్, గుడిపాడు మాజీ సర్పంచ్ బాలాంజనేయులు, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గండికోట లక్ష్మణ్ మరియు జూటూరు బ్రదర్స్ పరామర్శించారు.

## షైనింగ్ స్టార్ కు ఎంపికైన స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థి



యాడికి, జూన్ 8(అనంత ప్రభ )
పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వం అందజేయనున్న షైనింగ్ స్టార్ పురస్కారానికి యాడికి మండల కేంద్రములోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థి ఈ. తేజ ఎంపికయ్యారు. సోమవారం అనంతపురంలో నిర్వహించనున్న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ చేతుల మీదుగా తేజ షైనింగ్ స్టార్ పురష్కారం అందుకోనున్నారు. షైనింగ్ స్టార్ పురష్కారానికి ఎంపికైన ఈ. తేజను స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్ మెంట్ నాగేంద్ర, రంగ, ఇలాహి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. షైనింగ్ స్టార్ పురష్కారానికి ఎంపికైన తేజ మాట్లాడుతూ స్టార్ ప్యారడైజ్ పాఠశాల ఉపాధ్యాయుల ఉత్తమ భోధన, పాఠశాలలో క్రమశిక్షణ, ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహణ నాకు పురష్కారం వచ్చేలా చేశాయని తెలిపారు.

## విద్యార్థుల ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం...



పుట్టపర్తి , జూన్ 8 (అనంత ప్రభ)
టెన్త్, ఇంటర్ విద్యార్థులను అన్నివిధాలుగా ప్రోత్సహించ డమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం కొత్తచెరువు ధర్మవరం రోడ్డు వైపునున్న మైలేపల్లి శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో సోమవారం ఉదయం జరుగనున్న షైనింగ్ స్టార్స్ కార్యక్రమం సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను విద్యాశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.
సభా వేదిక, సిట్టింగ్ ఇతరత్రా ఏర్పాట్లను పరిశీలించి అవార్డు ప్రధానంపనులకుసంబంధించిన విషయాలను అధికారుల ద్వారాఅడిగితెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులను విద్యార్థులను మరింతగా ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని ఇందులో భాగంగా 2024 - 25 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో కూడా ఉత్తమ ప్రతిభ పటవాలు కనబరిచిన విద్యార్థులకు సోమవారం ఉదయం జిల్లాలోనిమంత్రులు,ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు, ఎంపీ తదితర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డుఅందించిఅభినందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలమరియు ఇంటర్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.
జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన వారిని 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం ద్వారా సన్మానించి,పురస్కారం చేయనున్నట్లు తెలిపారు.




## ప్రైవేట్ దోపిడీ పై పోరు.
## - ప్రెస్ క్లబ్లో దోపిడీ వ్యతిరేక పోస్టర్ల విడుదల



ఉరవకొండ, జూన్ 8 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా వ్యాప్తంగా చైతన్య నారాయణ విద్యా సంస్థల వ్యాపార దోపిడీని ఐక్య విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తూ పోస్టర్లు విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో వారు పోస్టర్లు విడుదల చేశారు.
ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నేతలు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యా దోపిడీ విద్యా మాఫియా అక్షరాలపై లక్షల వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నందు పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడుతున్నారని మండిపడ్డారు,నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుపుతున్నారని మండిపడ్డారు, శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులకు రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు ఫీజులు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలో సీబీఎస్ఈ పర్మిషన్ లేకపోయినా సీబీఎస్సీ అని ఏర్పాటు చేసుకొని ఇక్కడున్నటువంటి విద్యార్థుల కర్నూలుకి తీసుకొని వెళ్లి పరీక్షలు రాపిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు చేస్తున్నటువంటి విద్యా దోపిడీ మాఫియా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసినా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వేల రూపాయలు దండుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మేము విద్యార్థులకు ప్రతి శనివారం సెలవు ప్రకటించాలి నో బ్యాక్ డే ఉండాలి క్రీడలు ఆడించాలని పత్రికా ప్రకటన ఇస్తున్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ విద్యార్థులను క్రీడల వైపు చూడకుండా వారిని యంత్రాల్లాగా తయారు చేసే విధంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యా సమస్యలు చేస్తున్న దోపిడీని అడ్డుకట్టు వేయకపోతే సోమవారం నుంచి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపు ఇవ్వడం జరుగుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే డిఈఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ సహాయ కార్యదర్శి సమీర్ పవన్ తేజ నాగరాజు ఎస్ఎఫ్ఐ జయవర్ధన్ ఏఐఎస్బి విజయ్ తదితరులు పాల్గొన్నారులి


## గుర్తు తెలియని మహిళ శవం చేదించిన కూడేరు పోలీసులు




కూడేరు, జూన్ 8(అనంతప్రభ)
కూడేరు మండలం పరిధిలోని ఎన్.సి.సి నగర్ సమీపంలోని శనివారం గుర్తుతెలియని మహిళ శవం కనుగొన్న విషయం తెలిసినది, ఆదివారం కూడేరు సిఐ రాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి యందు పోస్టుమార్టం చేయించి అమ్మాయి వివరాలు సిఐ రాజు విలేకరులకు తెలియజేశారు, నిన్నటి దినం అనగా శనివారం గుర్తుతెలియని అమ్మాయి శవం వివరాలు తెలియజేశారు, అమ్మాయి జూన్ 4వ తేదీ మిస్సింగ్ కేస్ అనంతపురం పట్టణమునందు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు అమ్మాయి తల్లిదండ్రులు మిస్సింగ్ అయినట్లు అమ్మాయి కనబడట్లేదని తల్లిదండ్రులు కంప్లైంట్ చేయడం జరిగిందని, అమ్మాయి అనంతపురం టీవీ నగర్ కాలనీకి సంబంధించిన అమ్మాయిని మృతి చెందిన అమ్మాయి పేరు ఎరుకుల తన్మియ అమ్మాయి ఇంటర్,సెకండియర్ చదువుతున్నట్లు వయసు 20 సంవత్సరాలు అమ్మాయి చేతికి బ్రాస్ లైట్, కాలుకు నల్లపూసలగుర్తించి మృతి చెందిన తన్మయి తల్లిదండ్రులు ఆవేదన చెందారు, అమ్మాయి మరణమునకు కారణం అమ్మాయిని ప్రేమించిన వారిపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు, అమ్మాయి తల్లిదండ్రులు తెలిపిన కంప్లైంట్ ద్వారా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ రాజు విలేకరులకు తెలియజేశారు.

## ఆదివారం ఆసుపత్రికి సెలవా?

- ప్రభుత్వ వైద్యానికి రోగులు దూరం.
- వనరులు ఉన్నా ఫలితం సున్నా.
- ఫోటోలు తీయకూడదు అంటూ నర్స్ సెక్యూరిటీ రోగులపై వీరంగం.
- అత్యవసర చికిత్సలు లేక అవస్థలు.



ఉరవకొండ, జూన్ 8 (అనంత ప్రభ)
నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు ప్రభుత్వ వైద్యానికి రోజు రోజుకి దూరం అవుతున్నామనే భావనలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. కొందరు వైద్యులు వైద్యాధికారులు సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులను నిర్వర్తిస్తున్నారు. ఆదివారం వైద్యం కోసం వెళ్ళిన రోగులకు చుక్కెదురైంది. సిబ్బంది అందుబాటులో లేకపోయారని బాధితులు గగ్గోలు పెట్టారు. ఓనర్లు ఉన్నప్పటికీ వాటి ప్రయోజనం మాత్రం శూన్యంగా మారింది.
- వైద్య శాఖ పోలీస్ శాఖ ఆదివారం కూడా పనులు చేయాల్సిందే. అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది ఆదివారం అందుబాటులో లేకపోవడంతో అత్యవసర చికిత్సలు లేక రోగులు ఇబ్బందులకు గురయ్యారు. మూత్రశయ వ్యాధితో బాధితుడు ఆసుపత్రికి వచ్చారు. విపరీతమైన నొప్పితో తలకిందులయ్యారు. వైద్యో నారాయణ హరి మాట అలా ఉంచితే వైద్యం లేక రోగి టపీమనిపించే విధంగా మారింది. ఆసుపత్రిలో వైద్య సేవలు అంతంత మాత్రమే. అంటి ముట్టనట్టుగా సేవలందిస్తున్నారు.
55 వేల జనాభా కలిగిన ఉరవకొండ కేంద్రంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి నిత్యం ఏదో ఒక జబ్బుతో రోగంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు చుక్కెదురయ్యింది
ఆదివారం అత్యవసర చికిత్సలను జిల్లా కేంద్రాలకు రిఫర్ చేయకుండా కేంద్రంలోని మెరుగైన వైద్య సేవలు కొనసాగించాలని రోగులు, పేద ప్రజలు కోరుతున్నారు..

## సర్వం శివతత్వం
## -వైభవంగా బసవేశ్వరుని విగ్రహా విష్కరణ



ఉరవకొండ,జూన్ 8 (అనంత ప్రభ)
విడపనకల్ మండలం ఉండబండ గ్రామంలో మహాత్మా శ్రీ బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వేద మంత్రోత్సవాలతో ఉరవకొండ గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ రాజేంద్ర కరిబసవ స్వామి పర్యవేక్షణలో జరిగింది.
ఈ కార్యక్రమానికి నాగణ హల్లి స్వాములు శ్రీ కుమార స్వామి,శ్రీ శరణు స్వామి,శ్రీ మహంతి స్వామి,విగ్రహ శిల్పి సందీప్ కుమార్,నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం అధ్యక్షులు పి.నగన్న గౌడ్ పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ జగజ్యోతి బసవేశ్వరుని వచనాలు గురించి అతను పాటించిన వీరశైవ ధర్మాన్ని ఇప్పటి తరం వారు కూడా ఆచరించి నప్పుడే వీరశైవ ధర్మాన్ని కాపాడినవారు అవుతారని తెలిపారు.
ఉరవకొండ నియోజకవర్గంలో మొట్టమొదటి సరిగా ఈ గ్రామంలో జంగమ లిగాయత్ సమాజం వారు ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ గ్రామం మీద ఆ బసవేశ్వరుని కృప కటాక్షాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు వినోద్ కుమార్,భరత్ కుమార్,మహేంద్ర,నాగేంద్ర స్వామి,బండే గౌడ ,శివకుమార్,వీరభద్ర గౌడ్ నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సంఘము సభ్యులు చీకులగురికి బొజ్జప్ప,ప్యాపిలి సత్యనారాయణ, మోపిడి చంద్ర,టీచర్ లోకేష్,పాటిల్ నిరంజన్ గౌడ్ గ్రామ పెద్దలు ప్రజలు

## మిస్సయిన ఐదుగురు చిన్నారులను గంట వ్యవధిలో అప్పగించిన అనంతపురం రూరల్ పోలీసులు



అనంతపురం, జూన్ 8(అనంత ప్రభ)
స్థానిక బసవ తారకం కాలనీకి చెందిన లక్ష్మీదేవి తన 9 సంవత్సరాల కూతురు లాస్య కన్పించడం లేదని అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ లో ఈరోజు మధ్యాహ్నం ఫిర్యాదు చేసింది. సి.ఐ శేఖర్ వెంటనే స్పందించారు. తన ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. సదరు చిన్నారి కోసం వెదికేందుకు మొదలు పెట్టిన పోలీసులకు మరో నలుగురుమధు,ప్రభు, సుధీర్ , కుట్టీ లు మిస్సయినట్లు గుర్తించారు. వీరందరి కోసం గాలింపు చర్యలు చేపట్టి గంట వ్యవధిలో వెతికి పట్టుకున్నారు. ఈ ఐదుగురు చిన్నారులను వారి తల్లిదండ్రులకు సి.ఐ గారు అప్పగించారు.

## వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం



ఉరవకొండ, జూన్ 8 (అనంతప్రభ:)
రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి యమ్ టి, కృష్ణ బాబు విజయవాడలో ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి ప్రధాన కార్యదర్శి దేశాయ్ మహేశ్వర్ రెడ్డి కార్యవర్గ బృందం కలిసి వైద్య ఆరోగ్యశాఖలో బదిలీల పైన భార్యాభర్తలకు విఘాతం కలగకుండా ఒకే చోట పని చేసే లాగున అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు వై సత్య కుమార్ యాదవ్ ను కలిసి వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న పలు సమస్యలను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో వేడుకొన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు పరస్పర బదిలీల అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి..
## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసిన పోలీసులు.



పుట్టపర్తి, జూన్ 8 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు...
జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు ఈరోజు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.
సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.
చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అటువంటి వాటికి స్వస్తి పలికి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## శ్రీ చైతన్య మరియు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలి



అనంతపురం, జూన్ 8 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యా దోపిడీ విద్యా మాఫియా అక్షరాలపై లక్షల వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నందు పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడుతున్నారని మండిపడ్డారు,నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుపుతున్నారని మండిపడ్డారు, శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులకు రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు ఫీజులు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలో సీబీఎస్ఈ పర్మిషన్ లేకపోయినా సీబీఎస్సీ అని ఏర్పాటు చేసుకొని ఇక్కడున్నటువంటి విద్యార్థుల కర్నూలుకి తీసుకొని వెళ్లి పరీక్షలు రాపిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు చేస్తున్నటువంటి విద్యా దోపిడీ మాఫియా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసినా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వేల రూపాయలు దండుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మేము విద్యార్థులకు ప్రతి శనివారం సెలవు ప్రకటించాలి నో బ్యాక్ డే ఉండాలి క్రీడలు ఆడించాలని పత్రికా ప్రకటన ఇస్తున్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ విద్యార్థులను క్రీడల వైపు చూడకుండా వారిని యంత్రాల్లాగా తయారు చేసే విధంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు..







## బరువు తగ్గాలనుకునే వారికి మునగాకు పొడి దివ్యౌషధం



మునగలో విటమిన్లతో పాటు లవణాలు, యాంటీ యాక్సిడెంట్లు సమృద్ధిగా వుంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ మంచి ఔషధం. మునగాకుల్లో వుండే 46 రకాల సహజ యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధిత వ్యాధుల్ని, అల్జీమర్స్, అల్సర్లను అదుపు చేస్తాయి. కీళ్ళనొప్పులను తగ్గించడంలోను మునగ ముందుంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

మునగ గాయాలను త్వరగా మానేలా చేస్తుంది. పోషకాహారం తగినంత అందని బాలింతలకు గర్భిణీలకు మునగాకు పొడి దివ్యౌషధంలా పనిచేస్తుంది. మునగాకులో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగాకును రోజూ ఆహారంలో చేర్చుకోవాలి.

ఎండిన మునగ గింజల పొడి.. నీటిలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు. సుగంధ ద్రవ్యాలు, నూనెల తయారీలోను ఉపయోగిస్తారు.

## నిమ్మ ఆకుల్లో ఔషధ గుణాలు..



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## కాలేయానికి అద్భుత ఔషధం గుమ్మడికాయ



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.
మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## గులాబీ ఔషధ గుణాలు, ఇవి తెలుసా?



పువ్వుల్లో అందమైన పువ్వు గులాబీ అని వేరే చెప్పక్కర్లేదు. ఈ గులాబీ అందానికే కాదు ఔషధంగా కూడా మేలు చేస్తుంది. గులాబీలో ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి.
చర్మం ఎరుపుదనాన్ని, కమిలినట్లుండే చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. అంటువ్యాధులను నివారించడానికి, చికిత్స చేయడానికి సం-ˢయపడుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. కోతలు, మచ్చలు, కాలిన గాయాలను నయం చేస్తుంది. మానసిక స్థితిని దృఢపరుస్తుంది. తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇవే కాకుండా%ొా% బాదంపాలతో గులాబీ రేకులు కలిపి తీసుకుంటుంటే రక్తపోటు తగ్గిపోతుంది. గులాబీ రేకుల్ని కొబ్బరి నూనెతో కలిపి వేడిచేసి చల్లారిన తర్వాత తిలకంగా పెట్టు కుంటే మెదడు చల్లబడటమే కాక జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గులాబీలని హృద్రోగులు ఉన్న ప్రదేశంలో ఉంచితే వాటి నుంచి వచ్చే పరిమళం రోగాన్ని ఉపశమింప చేస్తుంది. గులాబీ పువ్వుల నుండి ఆవిరి ద్వారా తీయబడిన నూనె, గులాబీ అత్తరుని పరిమళ ద్రవ్యాలలో కొన్ని శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ నూనె నుండి తయారయ్యే రోజ్ వాటర్‌ను వాడటం మనకు తెలిసిన విషయమే. గులాబీ పండ్ల నుండి తయారయ్యే గులాబీ పండు గింజ నూనెను, చర్మ మరియు సౌందర్య సంబంధ ఉత్పత్తులలో వాడుతారు.

## కాఫీ మిమ్మల్ని కాపాడుతుంది - రోజుకు ఇన్ని కప్పులు తాగితే ఆ రోగాలన్నీ పరార్



కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల చాలా నష్టాలున్నాయని ఇప్పటివరకు ప్రాచుర్యంలో ఉన్న మాట. కాఫీ, టీలు చెడు అలవాట్లుగా కూడా పరిగణిస్తారు. “కనీసం కాఫీ అలవాటు కూడా లేదు” అని ఎటువంటి చెడు అలవాట్లు లేకపోవడానికి గుర్తుగా చెబుతుంటారు. అయితే ఈ వాదలన్నింటికి తెర దించే రోజు త్వరలో రాబోతోందని కొత్త అధ్యయనాలు చెబుతున్నాయి. అసలు కాఫీ ఎలా, ఎంత మోతాదులో తాగాలో తెలుసుకుందాం.

◉ రోజుకు మూడు కప్పుల కాఫీ వల్ల అనారోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని స్వీడన్ నిపుణులు తెలుపుతున్నారు.

◉ రక్తంలో ఎక్కువ స్థాయిలో కెఫిన్ ఉన్నపుడు స్థూల కాయం, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాలు తగ్గుతాయట.

క్యాలరీలు లేని కెఫిన్ కలిగిన పానీయాలు బరువు తగ్గించడంలో మంచి ఫలితాలను ఇస్తాయట. కానీ ఈ విషయం గురించి మరింత విపులంగా పరిశోధన సాగాలని స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ సుసన్నా లార్సన్ అభిప్రాయపడ్డారు. వారి పరిశోధనల్లో కెఫిన్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలిందని లారెన్స్ వివరించారు.

ఇండిపెండెంట్ గా కొంత మంది నిపుణుల చేసిన అధ్యయనాల్లో ఈ ఫలితాలకు బలాన్నిచ్చే ఆధారాలు లభించాయట. కెఫిన్ శరీరంలో జీవక్రియలను 3 నుంచి 11 శాతం వరకు పెంచుతుందని ఈ అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, స్థూల కాయ సమస్యలు చాలా పెద్ద హెల్త్ బర్డెన్ గా పరిణమించాయి. స్థూలకాయం డయాబెటిస్ కి మూల కారణం కావచ్చు కూడా.

కాఫీ శరీరంలో కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు తగ్గడం వల్ల డయాబెటిస్ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల నిజంగానే స్లిమ్ గా ఉండగలరా అనే విషయాన్ని భవిష్యత్తులో జరిగే పరిశోధనలు కచ్చితంగా నిర్ధారిస్తాయని ఈ అధ్యయనంలో పనిచేసిన ఇంపీరియల్ కాలేజ్ లండన్‌లోని క్లినికల్ సైంటిస్ట్ డాక్టర్ డిపెండర్ గిల్ వివరించారు.

బరువు తగ్గొచ్చనే ఆశతో కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కెఫిన్ తో వచ్చే దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఎప్పటికి పొంచి ఉంటుందని కూడా డాక్టర్ గిల్ అంటున్నారు. “కాఫీ వినియోగం పెరిగితే కొంత మందిలో నిద్ర సమస్యలు రావచ్చు. కొంత మందిలో పాల్పిటేషన్లు కలిగించవచ్చు, ఈ అధ్యయనాన్ని అనుసరించి కాఫీ వినియోగం పెంచడం అంత మంచిది కాదు” అని డాక్టర్ గిల్ సలహా ఇస్తున్నారు. ఇక ముందు ఈ విషయం మీద జరిగే పరిశోధనలకు వారి అధ్యయనం మార్గదర్శనంగా ఉంటాయని అంటారు.

## టమాటో సూప్ ఆరోగ్యానికి ఎంతో మంచిది

కావాల్సిన పదార్థాలు
టమోటా – పావు కిలో
బిర్యానీ ఆకు – ఒకటి
అల్లం తరుగు – అరస్పూను
పచ్చిమిర్చి – ఒకటి
ఉప్పు – రుచికి సరిపడా
గరం మసాలా – అర స్పూను
వెల్లుల్లి తరుగు – అర స్పూను
జీలకర్ర – అర స్పూను
నూనె – ఒక స్పూను
కొత్తి మీర తరుగు – ఒక స్పూను

టమాటోలలో పోషకాలు అధికం వీటిని తినడం వల్ల శరీరానికి అన్ని విధాలా మంచిది. టమాటో సూప్‌ను అప్పుడప్పుడు చేసుకుని తింటే ఎంతో మంచిది. వైరల్ ఫీవర్లు వస-న్న కాలంలో టమాటో సూప్ తాగడం చాలా ముఖ్యం. జలుబు, దగ్గు కూడా ఈ సూప్ వల్ల తగ్గుతుంది. ఇది కేవలం పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. చేయడం కూడా చాలా సులువు. పెద్దగా కష్టపడక్కర్లేదు. ఒకసారి ప్రయత్నించి చూడండి.



తయారీ ఇలా
1. టమోటోలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి.
2. స్టవ్ పై కళాయి పెట్టి టమోటో ముక్కలు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి, ఉప్పు వేసి మగ్గించాలి.
3. కళాయితే మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.
4. తరువాత మూత తీసి గరం మసాలా కూడా వేయాలి.
5. ఈ మిశ్రమాన్ని మీడియం మంట మీద 20 నిమిషాల పాటూ ఉడికించాలి.
6. మరొక కళాయిలో అరస్పూను వేసి జీలకర్ర, బిర్యానీ ఆకు వేసి వేయించాలి.
7. ఆ మిశ్రమాన్ని టమాటో గుజ్జులో వేయాలి. పైన కొత్తిమీర తరుగును చల్లాలి.

ఆరోగ్యానికి....
టమోటోలలో మన శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ టమోటో సూప్ బ్రేక్ ఫాస్ట్ సమయంలో తిన్నా మంచిదే. ఈ సూప్‌ను తరచూ తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న టాక్సిన్లను తొలగిస్తుంది. క్యాన్సర్ తో పోరాడే శక్తి శరీరానికి ఇస్తుంది. టోమాటోలు, మసాలా దినుసులతో రూపొందించే ఈ సూప్ గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. మధుమేహం ఉన్న వారికి ఈ సూప్ మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు, మెదడు వ్యాధులు ఉన్న వారు టమోటో సూప్ తరచూ తాగితే ఎంతో మేలు. మహిళలు కచ్చితంగా ఈ సూప్ తాగాలి. ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. టొమాటోలో ఉండే లైకోపీన్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లైకోపీన్ వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

## తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?

వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వరం తాటి ముంజలు. వీటినే ఐస్ యాపిల్స్ అంటుంటారు. వేసవి కాలంలో మాత్రమే ఇవి లభిస్తాయి. విటమిన్లు, కేలరీలు అధికంగా ఉండే వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి చలువ చేస్తాయి. వీటిని వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కల్తీ లేకుండా మనకు లభించేవి ఇవొక్కటేనని, కాబట్టి వీటిని తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్పరస్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయి.

ముఖంపై మొటిమల నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలను తినాలి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఎముకలను ధృఢంగా చేస్తాయి. కొవ్వును కరిగిస్తాయి. శరీర బరువును తగ్గించడంలో తోడ్పడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్నిస్తాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతలు తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాలేయ సంబంధిత సమస్యలు





తగ్గుతాయి. శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగించడంలో దోహదపడటంతోపాటు కేన్సర్ కణాల నిరోధానికి బాగా ఉపయోగపడతాయి.

వేసవిలో ఎండలవల్ల సహజంగా వచ్చే విరేచనాలు, అలసట, నీరసం, వాంతులు తాటి ముంజలు తినడం వల్ల తగ్గుతాయి. ట్యూమర్, బ్రెస్ట్ కేన్సర్ కణాలను అభివృద్ధి చేసే పెట్రో కెమికల్స్, ఆంథోసైనిన్ లాంటి వాటిని ముంజలు నిర్మూలిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రిన్లను సమతూకం చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో తోడ్పడతాయి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?




కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోషన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com